ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఓటింగ్‌కు బారులు తీరిన ఓటర్లు

- చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం
- వైసీపల్లెలో ఎంపీ మేడా, రెడ్డివారిపల్లెలో కొరముట్ల, ఆకేపాడులో ఆకేపాటి, రాజంపేట రూరల్‌లో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు ఓటు హక్కు వినియోగం
- పోలింగ్ ముగిసే నిర్ణీత సమయానికి పలు చోట్ల క్యూలైన్‌లో ఓటర్లు
- ఓటేసేందుకు తరలివచ్చిన మహిళలు, వృద్ధులు


పెనగలూరు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు


రాజంపేట: నందలూరు మండలం లేబాక జెడ్పీహెచ్ఎస్‌లో క్యూలైన్‌లో ఓటర్లు

రాజంపేట : రాజంపేట నియోజకవర్గంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 7గంటల సమయానికి 70 శాతంపైగా పోలింగ్ కొనసాగుతోంది. నియోజకవర్గంలోని రాజంపేట, రాజంపేట టౌన్, వీరబల్లి, సుండుపల్లె, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినప్పటికీ, చెదురుమదురు సంఘటనలు తలెత్తిన సకాలంలో పోలీసులు జోక్యంతో సద్దుమణిగాయి. ఓటు వేసేందుకు ముస్లింలు, మహిళలు, దళితులు భారీగా ఉదయం నుంచే తరలివచ్చారు.

వైసీపల్లెలో ఓటేసిన రాజ్యసభ సభ్యుడు..

నందలూరు మండలం వైసీపల్లెలో రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి ఓటు వేశారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత గంటా నరహరి రాజంపేట టౌన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే నందలూరు మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి నాగిరెడ్డిపల్లెలో ఓటువేశారు. ఇక్కడే టీటీడీ చైర్మన్ సోదరుడు భూమన శంకర్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆర్‌ఓ ఏమన్నారంటే..

ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఆర్‌ఓ మోహనరావు మాట్లాడుతూ అందరి సహకారంతో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించామన్నారు. పోలింగ్ సిబ్బంది తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ కేంద్రాలను ఈవీఎంలు అన్నమాచార్య యూనవర్సిటీ చేరగానే వాటిని రాయచోటిలోని స్ట్రాంగ్ రూంకు తరలిస్తామని చెప్పారు. ఎన్నికల సిబ్బందికి అందజేయాల్సిన అన్ని సదుపాయాలను, వసతులను కల్పించామన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవడం జరుగుతోందన్నారు. 7 గంటలకు వరకు 70 శాతం పోలింగ్ జరిగిందన్నారు. ఈవీఎంలు అక్కడక్కడా మొరాయించిన వెంటనే సరిచేసి పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నారు. 28 బూత్‌లో పోలింగ్ సమయం ముగిసే సరికి 56 మంది ఉంటే వారికి టోకెన్‌లు జారీ చేశామన్నారు.

దళవాయిపల్లెలో స్వల్ప ఉద్రిక్తత

పుల్లంపేట : మండలంలోని దళవాయిపల్లి గ్రామంలో సోమవారం జనసేన పార్టీకి చెందిన రాజారెడ్డి పోలింగ్ ప్రారంభం కాగానే ఈవీఎంలు ధ్వంసం చేశాడు. దీంతో రాజంపేట డీఎస్పీ చైతన్య, సీఐ మంజునాథరెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దడంతో పోలింగ్ యథావిధిగా కొనసాగింది. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. దళవాయిపల్లి బూత్‌ను రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్నికల అధికారిణి లీలారాణి పరిశీలించారు. మండల వ్యాప్తంగా 63 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారిణి తెలిపారు.

సిద్దవటంలో 77.9 శాతం ఓటింగ్

సిద్దవటం : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 77.9 శాతం ఓట్లు పోలయ్యాయని తహసీల్దారు మురాషావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మొత్తం ఓట్లు 31,587 గాను 24,510 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎన్నికల స్పెషల్ డీఎస్పీ రమాకాంత్, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, ఎస్ఐ పెద్ద ఓబన్నల ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సిద్దవటం మండలంలోఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఆయన అన్నారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : రాష్ట్రవాప్తంగా నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 50 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు నిర్వహించారు. 41,520 మంది జనాభా ఉండగా అందులో 21500 మంది మహిళలు, 20 వేల మంది పురుషులు ఉన్నారు. ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలు వద్ద బారులుతీరారు. వృద్ధులు సహాయకులు ద్వారా, దివ్యాంగులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి కొర్లకుంట గ్రామంలో ఓటు వేశారు. రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ముక్కవారిపల్లి పోలింగ్ స్టేషన్‌లో ఓటు వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 69 శాతం పోలింగ్ నమోదైంది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోడూరులో మహిళలు, వృద్ధులు బారులు

రైల్వేకోడూరు : రైల్వేకోడూరు మండల వ్యాప్తంగా 21 పంచాయతీలో భారీ ఎత్తున మహిళలు, వృద్ధులు 67 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెదురుమదురు సంఘటనలతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం నమోదైంది. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన అనంతరాజుపేట, రెడ్డివారిపల్లి, మైసూరువారిపల్లె, శెట్టిగుంట, రాఘవరాజుపురం తదితర గ్రామాలలో పోలీసులు మోహరించారు. వెబ్ కెమెరాలు మధ్య పోలింగ్ ప్రక్రియ జరిపారు.

రెడ్డివారిపల్లెలో ఓటు వినియోగించుకున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తన స్వగ్రామం రెడ్డివారిపల్లెలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మాయం కావడం ఖాయం అని అన్నారు. ఓటు హక్కు వినియోగం అనంతరం మాట్లాడుతూ ఉదయం నుంచే మహిళలు వృద్ధులు ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకోవడం వైఎస్సార్‌సీపీకి విజయ సంకేతమన్నారు. ఇది ఓర్చుకోలేని వృద్ధ నాయకులు, వలస పక్షులైన బత్యాల చెంగల్రాయుడు, రూపానందరెడ్డిలు మధ్యాహ్నం 2 గంటల నుంచి పోలింగ్ బూతులలో గొడవలకు పురమాయించడం వారి హేయమైన చర్య అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఉప సర్పంచ్ తోట శివసాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, పంజం సందీప్‌రెడ్డి, సీహెచ్ రమేష్, పర్వత విజయ్‌కుమార్‌రెడ్డి, అంబటి మురళీ, ఆదామ్ సాహెబ్, హరిక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లెలో అధిక పోలింగ్

వీరబల్లె (రాజంపేట) : మండలంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 34 బూత్‌లలో ఎన్నికలను నిర్వహించారు. ఉదయం ఈ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగగా, నిర్ణీత సమయంలోపు క్యూలైన్‌లో నిలుచున్న వారు ఓటు వేసేలా అధికారులు చర్యలు చూపారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలం మొత్తం 80 శాతం ఓటింగ్ నమోదైనట్టు తహసీల్దార్ తెలియజేశారు. ఓటు వినియోగించుకోవడంలో మహిళలు ఆసక్తి చూపారు.

చిట్వేలిలో..

చిట్వేలి : మండలంలో సార్వత్రిక ఎన్నికలకు 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఓటర్లు ఉదయం నుంచే ఓటు వేసేందుకు తరలిచ్చారు. రాత్రి 10 గంటలకు సమయంలోనూ క్యూలైన్‌లో ఓటర్లు ఉండటంతో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగలేదు. ఓటింగ్‌కు వచ్చిన వారికి అధికారులు ఓటు ఎలా వేయాలో తెలియజేశాలా సూచక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

పెనగలూరులో 76 శాతం పోలింగ్..

పెనగలూరు(ఓబులవారిపల్లె): సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మండలంలో 76 శాతం పోలింగ్ జరిగింది. ఎలాంటి ఉద్రిక్త సంఘటనలు జరగుండా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 41 బూతులు ఉండగా 31,329 మంది ఓటర్లు ఉన్నారు. మండలం వ్యాప్తంగా 23,810 ఓట్లు పోలయ్యాయి. అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించిన అధికారులు వెంటనే వాటిని పునరుద్ధరించి ఎన్నికలు కొనసాగించారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ స్టేషన్ల వద్ద భారీ సంఖ్యలో ఓటర్లు క్యూ లైన్లో వేచివున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిద్ధవరం పంచాయతీలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు కల్పించారు.

ఒంటిమిట్ట మండలంలో సజావుగా..

ఒంటిమిట్ట : మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ సజావుగా సాగింది. ఈ సందర్భంగా మండలంలో ఉన్న 30 పోలింగ్ బూత్‌లలో మొత్తం 24,577 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 9686 మంది, స్త్రీలు 10,068 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఒంటిమిట్ట తహసీల్దార్ వై.రమేష్ బాబు తెలిపారు.


నందలూరు మండలం టంగుటూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ముస్లిం మహిళలు


రైల్వేకోడూరు: మైసూరువారిపల్లెలో బందోబస్తు మధ్య సాగుతున్న ఓటింగ్ ప్రక్రియ


రాజంపేట: ఆకేపాడులో ఉదయాన్నే ఓటేసేందుకు వచ్చిన ఓటర్లు


రైల్వేకోడూరు: శెట్టిగుంటలో వాదులాడుకుంటున్న ఇరు పార్టీల వర్గీయులు


ఓబులవారిపల్లె మండల కేంద్రంలో ఉదయం 7 గంటలకే క్యూలైన్‌లో ఓటర్లు


పుల్లంపేట: ఓటును వేసేందుకు తరలివచ్చిన ఓటర్లు


చిట్వేలి మండలం రాజుకుంట గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత సమయం పూర్తయిన తరువాత క్యూ లైన్‌లో వేచివున్న 200 పైగా ఓటర్లు


ఒంటిమిట్ట: బూత్ నెంబర్ - 48లో బారులు తీరిన ఓటర్లు


సిద్దవటం : ఈవీఎం మొరాయించడంతో క్యూ లైన్‌లో వేచివున్న ఓటర్లు


సుండుపల్లె మండల కేంద్రంలోని మడితాడు పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు


వీరబల్లె మండలంలో ఓటు వేసేందుకు భారీ సంఖ్యలో క్యూలైన్‌లో వేచివున్న ఓటర్లు


పోలింగ్ సరళిపై మాట్లాడుతున్న ఆర్‌ఓ మోహనరావు


చిట్వేలిలోని పంచాయతీ కార్యాలయం వద్ద..



రాజంపేట: నాగిరెడ్డిపల్లి ఎంపీపీ స్కూల్ వద్ద దివ్యాంగుడిని మోసుకెళ్తున్న ఏఎస్‌ఐ, పోలీసులు


వీరబల్లె మండల కేంద్రంలోని ఓ పోలింగ్ బూత్‌లో రాత్రి ఏడు గంటలకు ఓటేసేందుకు వేచివున్న ఓటర్లు



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లెలో ఓటేసిన ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే సోదరుడు భూమన


ఓబులవారిపల్లె మండలం నూకనపల్లి గ్రామంలో ఓటు వేసేందుకు వస్తున్న దివ్యాంగుడు


రాజంపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత గంటా నరహరి

ఓటేసేందుకు బారులుతీరిన మహిళామణులు


రాజంపేట: ఈవీఎంలను స్ట్రాంగ్ రూంకు తీసుకువస్తున్న పోలింగ్ సిబ్బంది


వీరబల్లె మండలం రెడ్డివారిపల్లెలో బారులు తీరిన మహిళా ఓటర్లు


సిద్ధవటంలోని ఓ పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు ఓటేసేందుకు వేచివున్న మహిళలు


రైల్వేకోడూరులోని పోలింగ్ బూత్ వద్ద ఓటేసేందుకు బారులు తీరిన మహిళలు


సుండుపల్లె మండల కేంద్రంలోని జెడ్పీ ఉర్దూ పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు


ఒంటిమిట్ట: ఓటు వేసేందుకు వృద్ధురాలిని తీసుకువస్తున్న యువకుడు



గుర్రంకొండలో ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న మహిళలు



చిన్నమండెం మండలం పాలిమేరపల్లె పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

చెదురుమదురు ఘటనలు మినహా

పోలింగ్ ప్రశాంతం



రాయచోటిలో ఓటుహక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష



గాలివీడు మండలంలో క్యూలో నిలిచిన ఓటర్లు



పీలేరులో ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి

పీలేరు : పీలేరు, కలికిరి, కలకడ, కేవీపల్లె, వాల్మీకిపురం, గుర్రంకొండ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సిబ్బంది పోలింగ్‌సామగ్రితో ముందురోజే చేరుకోవడంతో సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. 15 మందికి ఒక ఎలక్ట్రానిక్ మిషన్ ఏర్పాటు చేయడంతో ఓటర్లు బారులు తీరి నిలుచుని ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అన్ని ప్రాంతాల్లో వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు వేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేయడంతో చెదురుముదురు సంఘటనలు మినహా పీలేరు, కలకడ, గుర్రంకొండ, కలికిరి, వాల్మీకీపురం, కేవీపల్లె మండలాల్లోని అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ సాగింది.

తొమ్మిది గంటలకే 10.36 శాతం పోలింగ్

అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు 10.36 శాతం పోలింగ్‌నమోదైంది. 9 గంటల నుంచి 11.00 గంటల వరకు 24.63 శాతం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 3.00 గంటల వరకు పీలేరులో 57.25 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 67.72 శాతం పోలింగ్ నమోదైంది. వాల్మీకిపురం మండలం జర్రవారిపల్లెలో వైఎస్సార్‌సీపీ పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి సతీ సమేతంగా ఓటు వినియోగించుకున్నారు. పీలేరులో ఎన్నికల సరళిని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి పరిశీలించారు. వాల్మీకీపురం మండలంలో 82.7శాతం, కలికిరిలో 80 శాతం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కేవీపల్లి, కలకడ మండలంలో మధ్యాహ్నం వరకు వందలమంది ఓటర్లు బారులు తీరి ఓటు వేసుకున్నారు.

చెదురు ముదురు ఘటనలు

పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సోమవారం జరిగిన ఎన్నికల్లో చెదురుముదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. గుర్రకొండ మండలం ఎల్లంపల్లి, గెర్రికుంటపల్లి గ్రామాల్లో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తింది. గెర్రికుంటపల్లిలో కాసేపు పోలింగ్ నిలిపివేశారు. కేవీపల్లె మండలంలోని జిల్లేల్లమంద పంచాయతీ దేవాండ్లపల్లె పోలింగ్ బూత్ వద్ద టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య చిన్నపాటి గొడవ చోటుచేసుకుంది. పోలీసులు చేరుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. కలకడ మండలం నవాబుపేటలో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది.

గుర్రంకొండలో 74 శాతం పోలింగ్

గుర్రంకొండ : మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో సోమవారం నిర్వహించిన సాధారణ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి మొత్తం 74 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం ఆరుగంటలు దాటినా సరిమడుగు, రామాపురం గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.

రాయచోటిలో..

రాయచోటి : సార్వత్రిక ఎన్నికలు రాయచోటి నియోజకవర్గంలో చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి 9.30 గంటల వరకు నిరంతరాయంగా సాగింది. ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్లు ఉదయం 6 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలైన్‌లో బారులు తీరారు. కొన్ని ప్రాంతాలలో ఈవీఎంలు కొంతసేపు మొరాయించడంతో గంట, గంటన్నర సమయం ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఈ పోలింగ్‌లో పురుషులు కంటే మహిళలు అధికంగా పాల్గొనడం విశేషం. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ రాంప్రసాద్‌రెడ్డిలు వారి జనరల్ ఏజెంట్లు ఎన్నికలను పర్యవేక్షిస్తూ వచ్చారు. అలాగే లక్కిరెడ్డిపల్లె మండలంలో 82 శాతం ఓటింగ్ నమోదైంది. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి బూడిద గుంటపల్లెలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి మద్దిరేవుల ఈడిగపల్లెలోను, జడ్పీటీసీ అంబాబత్తిన రమాదేవి దప్పేపల్లెలోను ఓటుహక్కును వినియోగించుకున్నారు. చిన్నమండెం మండలంలో 85 శాతం, రామాపురం మండలంలో 80 శాతం, నమోదైంది. సంబేపల్లె, గాలివీడులలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది.



చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



కలకడ మండలం యార్రయ్యగారిపల్లిలో బారులు తీరిన ఓటర్లు



వాల్మీకిపురంలో 94 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధురాలు శాంతమ్మ



లక్కిరెడ్డిపల్లెలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



కలికిరి : మేడికుర్తి ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కోసం క్యూలో ఉన్నట్లు ఓటర్లు



లక్కిరెడ్డిపల్లెలో ఓటుహక్కును వినియోగించుకున్న వృద్ధురాలు



కేవీపల్లె : గర్నిమిట్ట పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



పీలేరు : జాండ్ల పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన మహిళా ఓటర్లు



వాల్మీకిపురం మండలం వాయల్పాడులో వీల్‌చైర్‌లో వస్తున్న వ్యక్తి



రాయచోటి మార్కెట్ పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు



పీలేరు మండలంలో బారులు తీరిన మహిళా ఓటర్లు



కలకడ మండలం కె.బాటవారిపల్లెలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు



చిన్నమండెం మండలంలో కర్రల సాయంతో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు



వాల్మీకిపురం మండలం చింతపర్తిలో బారులు తీరిన ఓటర్ల



రామాపురం : నీలకంట్రావుపేటలో పోలింగ్ కేంద్రంలో ఓటర్లు



రామాపురంలో నాగేశ్వరనాయుడు స్ట్రచర్‌పై వచ్చి ఓటును వేస్తున్న దృశ్యం



కలకడ మండలం గుడిబండలో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలికి సాయం చేస్తున్న పోలీసులు



ఓటు వేసేందుకు వచ్చిన చింతపర్తికి చెందిన 85 ఏళ్ల వృద్ధుడు మురాషా



లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి బారులు తీరిన మహిళలు



పీలేరు : జాండ్ల పోలింగ్ కేంద్రంలో వృద్ధురాలిని మోసుకెళుతున్న దృశం